This Question Paper contains 8 Printed Pages. www.sakshieducation.com

**New Syllabus**

**21T**

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Time : 2 hours 45 min.]** **[Maximum Marks : 40**

**సూచనలు :**

1. ఈ ప్రశ్నాపత్రంలో 4 విభాగాలు (I, II, III, IV) ఉన్నాయి.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.
3. **విభాగం-I** లో ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం వ్రాయుము.
4. మీకివ్వబడిన 2గం॥ 45 ని॥ల సమయంలో 15 ని॥ల సమయం ప్రశ్నాపత్రం చదివి, దానిని అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.

## విభాగము – I

*4×4=16*

**సూచనలు :**

*(i)* అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

*(ii)* ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

*(iii)* ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయుము.

*(iv)* ప్రతి ప్రశ్నకు 8–10 వాక్యాలలో సమాధానం రాయుము.

1. ఈ క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి భారతదేశ శీతోష్ణస్థితి మరియు హిమాలయాల గురించి వ్యాఖ్యానించండి.

హిమాలయాల వల్ల శీతోష్ణస్థితి అనేక విధాలుగా ప్రభావితం అవుతుంది. ఇవి భారతదేశ ఉత్తర సరిహద్దులో రక్షణ కవచాలుగా ఉండి తీవ్ర చలికాలంలో మధ్య ఆసియా నుండి వచ్చే చల్లటి గాలులను అడ్డుకుంటాయి. వేసవిలో వర్షాలకు, పశ్చిమ కనుమలు దాటిన తరువాత ఉన్న ప్రాంతంలో ఋతుపవన శీతోష్ణస్థితికి హిమాలయాలే కారణం. అవే లేకపోతే ఉత్తర ప్రాంతం పొడిగా ఉండేది.

**(లేదా)**



www.sakshieducation.com
www.sakshieducation.com

1. క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి వ్యాఖ్యానించండి.

ప్రపంచ వ్యాప్తంగా అనేక శాస్త్రజ్ఞులు ఒక విషయంపై ఏకీభవిస్తున్నారు. మానవ కారణంగా భూగోళం వేడెక్కుతోంది అన్నది వాస్తవం. ఇది తీవ్ర పరిణామాలకు దారి తీస్తోంది. రాబోయే సంవత్సరాలలో వాతావరణంలో తీవ్ర పరిణామాలు సంభవించ వచ్చని, జీవ మనుగడకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

2. ఈ పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు జవాబులు రాయుము.

| భారత దేశంలో కొన్ని కీలక ఖనిజాల తవ్వకంలో పెరుగుదల (వేల టన్నులలో) | | |
|---|---|---|
| **ఖనిజం** | **1997-98** | **2008-09** |
| బాక్సైట్ | 6,108 | 15,250 |
| బొగ్గు | 2,97,000 | 4,93,000 |
| ఇనుప ఖనిజం | 75,723 | 2,23,544 |
| క్రోమైట్ | 1,515 | 3,976 |

(a) పై పట్టికలోని వివరాలు దేనిని తెలియ జేస్తాయి?


(b) ఇతర ఖనిజాలతో పోల్చినప్పుడు ఏ ఖనిజము యొక్క వెలికితీత 2008-09 నాటికి రెండింతల కన్నా ఎక్కువ కాలేదు?

(c) గనుల తవ్వకం పెరగడానికి కారణాలేమై ఉంటాయి?

(d) గనుల తవ్వకం వేగంగా వృద్ధి చెందటం వల్ల పర్యావరణానికి, మనుషులకు ఏ విధమైన నష్టాలు జరుగుతాయి?

**(లేదా)**

2.






www.sakshieducation.com

www.sakshieducation.com

(a) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?

(b) స్త్రీ, పురుష నిష్పత్తి అనగా నేమి?

(c) లింగ నిష్పత్తిలో 1951 నుండి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?

(d) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?

3. ఈ రోజుల్లో ఆర్థిక వ్యవస్థలోని ఏ రంగములో ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి? కారణాలు తెల్పండి.

**(లేదా)**

3. పట్టణీకరణ వల్ల ఎదురవుతున్న సవాళ్ళను పేర్కొని నివారణా మార్గాలు చూపండి.

4. భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించండి.

(a) న్యూఢిల్లీ

(b) అరుణాచల్ ప్రదేశ్

(c) భారత ప్రామాణిక రేఖాంశం

(d) సాత్పురా పర్వత శ్రేణి

(లేదా)

4. (a) హైదరాబాద్

(b) కన్యాకుమారి

(c) ఇందిరా పాయింట్

(d) ఛోటానాగ్‌పూర్



www.sakshieducation.com

www.sakshieducation.com

## విభాగము – II

6×2=12

**సూచనలు :**

(i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం రాయుము.

**5.** భారత దేశంలో ఢిల్లీ రెండవ అత్యంత పెద్ద నగరముగా పేర్కొనబడుటకు గల కారణము లేవి?

**6.** మీ కుటుంబము యొక్క ఒక వారం ఆహారపుటలవాట్లను విశ్లేషించండి. దీని ప్రభావము వ్యవసాయం, పర్యావరణంపై ఏ విధంగా పడుతుందో రాయండి.

**7.** భారత దేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి?

**8.** అభివృద్ధిని కొలవడానికి గల వివిధ సూచికలు ఏవి? వాటిలో నీవు దేనితో ఏకీభవిస్తావు?

**9.** ఈ క్రింది పట్టిక పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కింది పట్టిక భారతదేశంలో 1972–73 మరియు 2009–10 సంవత్సరాలలో వివిధ రంగాలలో ఉపాధి పొందిన వారి వివరాలను తెలుపుతుంది.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవా రంగం |
|---|---|---|---|
| 1972–73 | 74% | 11% | 15% |
| 2009–10 | 53% | 22% | 25% |

(a) పై పట్టికలో నీవు గమనించిన ప్రధాన మార్పులేవి?

(b) ఈ మార్పులకు గల కారణాలేవి?

**10.** ప్రపంచీకరణ దేశాలను అనుసంధానం చేయుటం వల్ల ఉత్పత్తిదారుల మధ్య పోటీని పెంచుతుంది. సమర్థించుము.


www.sakshieducation.com

www.sakshieducation.com


## విభాగము – III

$7 \times 1 = 7$

**సూచనలు :**

(i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

(iii) ప్రతి ప్రశ్నకు 1–2 వాక్యాలలో సమాధానం రాయుము.

11. విదేశీ వాణిజ్యానికి, విదేశీ పెట్టుబడికి మధ్య గల భేదమేమి?


12. బహుళ పంటల విధానమనగా నేమి?

13. అడవుల నరికివేత భూగోళం వేడెక్కడాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

14. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికుల పరిస్థితులను మెరుగు పరచడానికి కొన్ని సంస్కరణలను సూచించుము.

15. మీ ప్రాంతంలో గల ప్రధానమైన వ్యవసాయేతర కార్యకలాపాలేవి?

□ పటాన్ని పరిశీలించి 16, 17 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




భారతదేశం – నైరుతి ఋతుపవనాల ప్రవేశం

16. ఋతు పవనాలు మహారాష్ట్రలో ఎప్పుడు ప్రవేశిస్తాయి?

17. ఋతు పవనాలు కేరళలో ఎప్పుడు ప్రవేశిస్తాయి?



www.sakshieducation.com

www.sakshieducation.com

## విభాగము - IV

$10 \times \frac{1}{2} = 5$

**సూచనలు :**

(i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు 4 సమాధానాలు ఇవ్వబడినాయి. సరియైన సమాధానాన్ని ఎన్నుకొని, ప్రశ్న సంఖ్యను మరియు సమాధానానికి సంబంధించిన ఆంగ్ల అక్షరాన్ని A/ B/ C/ D మీకివ్వబడిన జవాబు పత్రంలో రాయుము.

(iii) ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

18. ఏది తప్పుగా జతపరచబడినది?

(A) జమ్ము కొండలు – జమ్ము కాశ్మీర్

(B) మిష్మి కొండలు – అరుణాచల్ ప్రదేశ్

(C) కొచ్చార్ – అస్సాం

(D) పాట్కాయ్ – ఉత్తర ప్రదేశ్

19. ఊటీ ఈ క్రింది పర్వతాలలో ఉంది.

(A) మహదేవ్ కొండలు

(B) నీలగిరి

(C) ఆరావళి

(D) అన్నామలై

20. క్రింది వానిలో ప్రజా పంపిణీ వ్యవస్థతో సంబంధం గలది.

(A) స్వయం సహాయక బృందాలు

(B) బ్యాంకులు

(C) రైతు బజార్

(D) చౌక ధరల దుకాణం

21T/New
G

www.sakshieducation.com

www.sakshieducation.com


21. జర్మన్ పదము "ట్రేడ్" యొక్క అర్థము.

(A) వాణిజ్యం

(B) ట్రాక్

(C) ఋతుపవనం

(D) జెట్ స్ట్రీమ్

22. ఈ దిగువ వానిలో సింధు నదికి ఉపనది కానిది.

(A) సట్లెజ్

(B) తీస్తా

(C) రావి

(D) చీనాబ్

23. జనాభా గణన ప్రకారం పని చేసే వయస్సు.

(A) 10-14 సం॥లు

(B) 20-60 సం॥లు

(C) 15-59 సం॥లు

(D) 21-62 సం॥లు

24. సిమ్లా, నైనితాల్, ముస్సోరి వంటి వేసవి విడిది స్థావరాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి.

(A) ఉన్నత హిమాలయాలు

(B) నిమ్న హిమాలయాలు

(C) శివాలిక్ శ్రేణి

(D) నీలగిరి


www.sakshieducation.com

www.sakshieducation.com


25. ప్రభుత్వము ఆహార ధాన్యాల నిల్వ కోసం ప్రధానంగా గోధుమలు, బియ్యం దీని ద్వారా సేకరిస్తుంది.

(A) బి.సి.సి.ఐ.

(C) యఫ్.సి.ఐ.

(B) డి.సి.ఐ.

(D) యఫ్.సి.సి.ఐ.

26. ఆరావళి పర్వతాల పర్షచ్ఛాయా ప్రాంతంలో గల ఎడారి.

(A) సహారా

(B) థార్

(C) అటకామా

(D) సోన్

27. జనసాంద్రత అనగా ................

(A) జనాభా పెరుగుదల

(B) మొత్తం జనాభా

(C) నిర్దిష్ట వైశాల్యంలో గల ప్రజల సంఖ్య

(D) అల్ప జనాభా

www.sakshieducation.com



www.sakshieducation.com